మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 03-11-2025 | సంపుటి : 14 | సంచిక :147 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 03-11-2025 | Volume :14 | Issue:147 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## ఘోర రోడ్డు ప్రమాదం..
# 18 మంది మృతి..



**నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు రోడ్డు పక్క ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టడంతో 18 మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. జోద్‌పూర్, సుర్ సాగర్ ప్రాంతానికి చెందిన 22 మంది బికనేర్‌లోని కోలాయత్ గుడికి వెళ్లారు. దర్శనం చేసుకుని ఆదివారం టెంపో కారులో ఇంటికి తిరిగి వస్తూ ఉన్నారు.

ఈ నేపథ్యంలోనే ఫలోడి జిల్లాలోని మటోడా ఏరియాలో ఊహించని దారుణం చోటుచేసుకుంది. టెంపో కారు రోడ్డు పక్క ఆగి ఉన్న ఓ వాహనాన్ని ఢీ కొట్టింది. ఢీకొట్టిన వేగానికి టెంపో నుజ్జునుజ్జయింది. టెంపోలో ప్రయాణిస్తున్న 18 మంది భక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెను వెంటనే రంగంలోకి దిగారు. సహాయక చర్యలు మొదలు పెట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. ఇక, ఈ సంఘటనపై ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

# విశ్వ విజేతలు





**నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** కల నిజమైంది.. మహిళ క్రికెటర్లు చరిత్ర తిరగరాశారు. భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడింది. ముంబైలో జరిగిన ఫైనల్‌లో సమిష్టి ప్రదర్శనతో అదరగొట్టిన భారత్.. ప్రత్యర్థి దక్షిణాఫ్రికాను చిత్తు చేసి తొలిసారి విశ్వవిజేతగా నిలిచింది. ఈ మ్యాచులో సఫారీలను 52 రన్స్‌తో ఓడించింది. 2005, 2017 ఫైనల్స్‌లో చేజారిన కలను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు సాకారం చేసింది.

బ్యాటింగ్‌లో షెఫాలీ, దీప్తి మెరుపులు

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓపెనర్లు షెఫాలీ వర్మ (87), స్మృతి మంధాన (45) జట్టుకు కళ్లుచెదిరే ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ముఖ్యంగా షెఫాలీ మెరుపు బ్యాటింగ్‌తో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్‌ప్రీత్ కౌర్ (20) త్వరగా నిష్క్రమించినా.. ఆల్ రౌండర్ దీప్తి శర్మ (58 నాటౌట్), రిచా ఘోష్ (34) నిలకడగా ఆడి.. జట్టు స్కోరు 298కి చేర్చారు.

బౌలింగ్‌లో మ్యాజిక్

299 పరుగుల లక్ష్యంతో ఛేదన మొదలుపెట్టిన దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు లారా వోల్వార్ట్ (65), తాజ్మిన్ బ్రిట్స్ (23) మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే కీలక సమయంలో అమన్‌జోత్ కౌర్ మెరుపు ఫీల్డింగ్‌తో బ్రిట్స్ రనౌట్ అవ్వడం మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వేసిన మాస్టర్ స్ట్రోక్ అద్భుత ఫలితాన్నిచ్చింది. బ్యాటింగ్‌లో అదరగొట్టిన షెఫాలీ వర్మను అనూహ్యంగా బౌలింగ్‌కు తీసుకురాగా, ఆమె బ్రేక్‌త్రూలు అందించింది. తన అద్భుతమైన స్పిన్ మాయాజాలంతో షెఫాలీ.. దక్షిణాఫ్రికా కీలక బ్యాటర్లైన సునె లూస్ (25), మరిజానే కాప్ (4) వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో, ఒత్తిడిలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు చేతులెత్తేశారు. భారత మహిళలు చారిత్రక విజయాన్ని సాధించడంతో దేశమంతా సంబరాల్లో మునిగిపోయింది.

# పేదలకు ఒక న్యాయం..
## పెద్దలకు మరో న్యాయమా..?



**హైదరాబాద్, నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కేవలం పేదల ఇళ్లను ఎందుకు కూల్చుతుందో సమాధానం చెప్పాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.. పెద్దల జోలికి హైడ్రా ఎందుకు వెళ్లడం లేదన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం కేటీఆర్ హైడ్రా ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. హైడ్రాపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వడంతోపాటు.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. యూపీలో బుల్డోజర్‌ను అడ్డుకుంటానన్న రాహుల్.. తెలంగాణలో పేదల ఇళ్లు కూలుస్తుంటే ఎందుకు మాట్లాడరన్నారు. భట్టి విక్రమార్క చెప్పిన బిల్డర్లపై ఇప్పటి వరకు చర్యలు లేవంటూ కేటీఆర్ విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు న్యాయమే చేశాం.. తాము ఎవరికీ అన్యాయం చేయలేదంటూ కేటీఆర్ పేర్కొన్నారు. హైడ్రా బాధితులకు అండగా ఉంటామని హామీఇచ్చారు. బాధితులకు సమయం ఇస్తే కోర్టుకు వెళతారన్న హైడ్రా కమిషనర్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు కేటీఆర్. న్యాయం కోసం కోర్టుకు వెళ్లే అవకాశం కూడా ప్రజాస్వామ్యంలో బాధితులకు లేదా ? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాంధీ భూమి జోలికి హైడ్రా ఎందుకు వెళ్లడం లేదన్నారు కేటీఆర్. రేవంత్ ఒత్తిడి వల్లే అధికారులు స్వయంగా ఆయన భూమికి ఫెన్సింగ్ వేసి పెట్టారన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇళ్ల కూల్చివేతను వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక స్వయంగా పేదల ఇళ్లను కూల్చడంపై దృష్టి పెట్టారని విమర్శించారు కేటీఆర్. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లను కూల్చడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా కారణంగా ఇళ్లు కోల్పోయిన పలువురు బాధితులతో మాట్లాడారు కేటీఆర్. తాము అధికారంలోకి వచ్చాక బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

### తెలంగాణ రైతులుకు
# గుడ్‌న్యూస్..

**హైదరాబాద్, నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్. వానాకాలం సీజన్‌లో సన్న రకం ధాన్యం సాగు చేసిన రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.500 బోనస్ మొత్తాన్ని చెల్లించే ప్రక్రియ ఎట్టకేలకు మొదలైంది. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ సన్న వడ్లను విక్రయించిన రైతులకు ముందుగా కనీస మద్దతు ధర చెల్లించిన అనంతరం.. ఈ బోనస్ మొత్తాన్ని విడతలవారీగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఈ బోనస్‌ను అమలు చేస్తుండటంతో సన్నాలు సాగు చేసిన రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో రికార్డు స్థాయిలో మొత్తం 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దీని ద్వారా సుమారు 158.85 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా.. ఇందులో 92.62 లక్షల టన్నులు సన్న రకం, 66.23 లక్షల టన్నులు దొడ్డు రకం

2లో

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో
## కాంగ్రెస్ ఓటర్లను బెదిరిస్తోంది



**హైదరాబాద్, నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో సత్తా చాటాలి

**హైదరాబాద్, నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ శ్రేణులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, డివిజన్, బూత్ ఇన్‌చార్జిలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఓటరునూ ఓటు వేయాలని అభ్యర్థించాలని, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు, డివిజన్, బూత్ లెవల్ ఇన్‌చార్జిలు సమన్వయంతో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. తద్వారా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# మహిళా కానిస్టేబుల్‌పై విద్యార్థినుల దాడి



**హైదరాబాద్, నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో అత్యంత ఉద్రిక్తతకు దారితీసిన ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రిన్సిపాల్ అక్రమాలు, వేధింపులకు వ్యతిరేకంగా మెరుపు ధర్నాకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఆందోళన చేపట్టడంతో ట్రాఫిక్ స్తంభించింది. కళాశాల హాస్టల్లో సమస్యలు, సరైన సౌకర్యాలు లేకపోవడం.. ముఖ్యంగా ప్రిన్సిపాల్ అనుచిత ప్రవర్తనపై విద్యార్థినులు ఆగ్రహంతో రోడ్డెక్కారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని.. ఆందోళనను విరమింపజేయడానికి ప్రయత్నించారు.

ఈ క్రమంలో.. ఆందోళన చేస్తున్న విద్యార్థినులను అదుపులోకి తీసుకునే

2లో

## ప్రిన్సిపల్ అక్రమాలు, వేధింపులపై గళం.... మహిళా కానిస్టేబుల్‌పై విద్యార్థినుల దాడి

ప్రయత్నంలో.. ఓ మహిళా కానిస్టేబుల్ విద్యార్థినులతో వాగ్వాదానికి దిగారు. అదే సమయంలో.. ఆ కానిస్టేబుల్ ఒక విద్యార్థినిపై చేయి చేసుకోవడంతో అక్కడి పరిస్థితి అదుపు తప్పింది. తమపై చేయి చేసుకున్నందుకు ఆగ్రహించిన మిగతా విద్యార్థినులు వెంటనే మహిళా కానిస్టేబుల్‌పై తిరగబడ్డారు. తిరిగి ఆమెపై దాడి చేశారు. "న్యాయం చేయాలని వస్తే మమ్మల్నే కొడతారా..?" అంటూ నిలదీశారు. గురుకుల కళాశాలల్లో ఇలాంటి వేధింపుల కేసులు తరచూ బయటపడుతున్నప్పటికీ, సాంఘిక సంక్షేమ శాఖ పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టడంలో విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి.

ఈ ఘటన కళాశాల పాలకమండలిపై, స్థానిక విద్యాధికారుల నిర్లక్ష్యంపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. విద్యార్థినులు తమ ఆందోళనను విరమించేది లేదని , జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరించేవరకు అక్కడే ఉంటామని తేల్చిచెప్పారు. పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారకుండా ఉండేందు కు పోలీసులు, కొంతమంది విద్యార్థినులను బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఇదిలా ఉండగా.. నవంబర్ 3వ తేదీ నుంచి కళాశాలలు బంద్ చేస్తామని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య తెలిపింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బకాయిల చెల్లింపుకు నవంబర్ 1వ తేదీ వరకు గడువు విధించినా.. ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో నవంబర్ 3వ తేదీ నుంచి కళాశాలలను బంద్ చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు.

## తెలంగాణ రైతులుకు గుడ్‌న్యూస్..

ధాన్యం ఉన్నట్లు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం మొత్తం 80 లక్షల టన్నుల వడ్లను కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది, ఇందులో 40 లక్షల టన్నులు సన్న రకమే కావడం విశేషం. ఈ అంచనా ప్రకారం.. సన్నాలు సాగు చేసిన రైతులకు బోనస్ రూపంలో సుమారు రూ. 2 వేల కోట్ల భారీ ప్రయోజనం చేకూరనుంది. గత సంవత్సరం దొడ్డు రకం సాగు కంటే ఈసారి సన్నాల సాగు గణనీయంగా పెరగడానికి ప్రభుత్వ బోనస్ ప్రకటనే ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ధాన్యం కొనుగోళ్లలో మొదటి నెల అయిన అక్టోబర్‌లో.. 18,289 మంది రైతుల నుంచి 1,52,977 క్వింటాళ్ల సన్న వడ్లను, అలాగే 1,17,623 క్వింటాళ్ల దొడ్డు రకం ధాన్యాన్ని సేకరించారు. అక్టోబర్ నెలాఖరు వరకు ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధర కింద రూ.646.41 కోట్లు చెల్లించాల్సి ఉండగా.. ఇందులో ఇప్పటికే రూ.372.78 కోట్లు చెల్లింపులు పూర్తయ్యాయి. ఇక, సన్నాలకు బోనస్ కింద మొత్తం రూ.76.49 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ప్రస్తుతం మొదటి విడతగా రూ.43 లక్షలను విడుదల చేసారు. మిగిలిన బోనస్ మొత్తాన్ని కూడా ప్రభుత్వం త్వరలో విడతలవారీగా రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అయితే.. గత యాసంగి సీజన్‌కు సంబంధించి సన్నాల బోనస్ బకాయిలు రూ.1,159 కోట్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ వానాకాలం చెల్లింపులు ప్రారంభం కావడంతో, యాసంగి బకాయిలు కూడా త్వరలో విడుదల కావచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎడ్ల శోభకు ఆర్థిక సహాయం అందజేసిన పదవ తరగతి స్నేహితులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన 2001- 02 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు, చిన్న నాటి స్నేహితులు పదవ తరగతి వరకు కలసి చదువుకున్న స్నేహంతో ఎడ్ల శోభ భర్త ఇటీవల అనారోగ్యంతో చనిపోగా 2 నెలల తరువాత అనివార్యం కారణాలతో కొడుకు చనిపోవడంతో శోభ కుటుంబం తీవ్రమైన శోక సముద్రంలో కూరుకుపోయింది. విషయం తెలుసుకున్న స్నేహితులు. ఆదివారం స్నేహితురాలు శోభ తన అత్త వారి ఊరి తిర్మలగిరిలో ఉన్న ఇంటి వద్ద 2001- 02 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు మొత్తం కలసి 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి శోభకు మనో ధైర్యం కల్పించారు. అలాగే శోభ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని చిన్న నాటి స్నేహితులు ఆమెకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. స్నేహితులు రచ్చ వెంకటేష్, భాషిపాక రమేష్, వంగూరి నర్సింహా ఇ.బాలాజీ, బి.రాజన్న, ఎన్.రాజ శేఖర్, ఎండీ.హసీనా, పి.కుమార్ (చిన్న), పి.భవాని, డి.శ్రీను, ఎం.రవి నాయక్, బి.గోవర్ధన్, వి.నర్సింహా, ఎన్.భాస్కర్, ఎం.భాస్కర్, బి.మాధవి, జె.వెంకట్, వి.రేణుక, పి.సరిత, బి.కవిత, బ్రహ్మము, ఎన్.నర్సమ్మ, పెద్ది కుమారస్వామి, ఎన్.ఈర్య తదితరులు. పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ లో ప్రచారం చేసిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు



**తిరుమలగిరి, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం ఈరోజు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రాజ్ నగర్ బూత్ నెంబర్ 358 లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ ,దుప్పెల్లి అబ్బాస్ పత్తేపురం సుధాకర్ గుగులోత్ భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల యూత్ ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ, వేల్పుల రమేష్, చంటి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బోడగుట్టలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల ధారణ



**కాజీపేట్ నవంబర్ 2 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని 47వ డివిజన్ పరిధిలో బోడగుట్ట మాల కుల సంఘం అధ్యక్షులు రామిళ్ళ శేఖర్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాలదరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ విగ్రహ స్థాపకులు గూడెం కుమారస్వామి, బండి యాదగిరి, దాగిళ్ళ కుమార్, కొంగరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల కులస్తుడు అంబేద్కర్ ఇస్టు సామాజికవేత్త మాలక్పుర సంఘ నాయకులు రామిళ్ళ శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు లేని ఊరు అంటూ ఏదీ లేదు కానీ జయంతి వర్ధంతి లలో మాత్రమే అంబేద్కరిస్టులు గాని రాజకీయ నాయకులు గాని అభిమానులే గాని పరుగు పరుగున వచ్చి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఫోటోలు దిగి దిగుతుంటారు. అలా కాకుండా అంబేద్కర్ భావాలను భావితరాలకు ఉపయోగపడేందుకు కులమత ప్రాంతాలకు అతీతంగా ప్రతినెల మొదటి ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహాన్ని కడిగి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆలోచన విధానాలను స్మరించుకొనడానికి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది అని అన్నారు. అనంతరం మంచాల స్వప్న మాట్లాడుతూ ప్రతి నెలలో వచ్చే మొదటి ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసే కార్యక్రమం అనేది చాలా మంచి కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై కులం కుశంగా చర్చించుకోవడం జరిగింది.



బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్న కాలరాస్తున్న రాజకీయ పార్టీలను మరియు రాజ్యాంగబద్ధ వ్యవస్థను తప్పుపడుతూ తీవ్రంగా ఖండిస్తూ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు డాక్టర్ పుచ్చల లక్ష్మీనారాయణ, కొరివి అనిల్ కుమార్, అంకేశ్వర రామచంద్రరావు, మగ్గిడి యాదగిరి, రామిల్ల విజయ, గుండాల సదానందం, సుధమల్ల ఏలేశ్వర్ రావు, మేకమల్ల శివకృష్ణ, గూడెం రాజేష్, మేకమల్ల రోహిత్ కుమార్, నేరటి రాజేష్, గూడపు శేఖర్, కొంగరి పృధ్వి, రాజశేఖర్, మగ్గిడి సుహాసిని, బైరం వసంత, రామిల్ల రాగిణి, దంతమల్ల ఉమాదేవి, నాతి ప్రియాంక, గూడెం సరోజన, సింగర్ పుష్పలీల, ఓరుగంటి రాణి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ,ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ చలో హైదరాబాద్

### 8,9తేదీల్లోఎల్బీనగర్లో జరిగే జైహొజాతీయ సమ్మేళనానికి తరలిరావాలి

### ప్రజలకు జైభారత్ పిలుపు



**తిరుమలగిరి, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** హిందూ ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ హైదరాబాదులోని ఎల్బీనగర్లో జరిగే జైహొ మూడవ జాతీయ సమ్మేళనానికి తరలిరావాలని పిలుపునిస్తూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం క్రాస్ రోడ్ వద్ద జైభారత్ ఎస్టి పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఖదిజ్ఞాసి శ్రీను నాయక్ , జైహొ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర నాయకులు, జర్నలిస్టు బైరబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 8 తేదీన జరిగే హిందూ ముస్లిం సమైక్యత ప్రదర్శన, 8,9 జరిగే జైహొ జాతీయ సమ్మేళనం కరపత్రాలు పంపిణీ చేసి తిరుమలగిరి క్రాస్ రోడ్ వద్ద కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మతోన్మాదం విలయతాండవం చేస్తుందని, అన్ని రకాల మతోన్మాదాలను తుదముట్టిస్తూ హిందూ, ముస్లిం ఐక్యతను సాధించడమే లక్ష్యంగా ఈ జాతీయ సమ్మేళనం జరుగుతుందని అన్నారు. గాంధీ, గఫార్ ఖాన్ లు చూపిన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చెప్పినట్టు వేదాంతమేధస్సు ఇస్లాం శరీరంతో కూడిన మహోజ్వల భారతదేశాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి గుండు వెంకన్న, జహంగీర్, శేఖర్ రెడ్డి, కొత్తగట్టు యాదగిరి, దానయ్య, శ్యామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నల్ల నరసింహులు జయంతి వేడుకలను జయప్రదం చేయాలి.

**తిరుమలగిరి నవంబర్ 2. నమస్తే హైదరాబాద్ ప్రతినిధి**ఈనెల 5న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో నిర్వహించే కామ్రేడ్ నల్ల నరసింహులు 32వ వర్ధంతి వేడుకలు జయప్రదం చేయాలని మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు నేత అన్నారు ఆదివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని పెన్షనర్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్ల నరసింహులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సిపిఐ పార్టీ నాయకుడిగా ప్రజల విముక్తి కోసం ప్రాణాలు లెక్కచేయకుండా ఉద్యమించిన యోధుడు అని ఆయన అన్నారు తెలంగాణ విముక్తి పోరులో పలుమార్లు పోలీసులకు పట్టుబడిన వెన్ను చూపని ధీరుడు అని ఆయన చెప్పారు న్యాయస్థానంలో మూడుసార్లు ఉరిశిక్ష విధించిన భయపడకుండా తన వాదనను అత్యంత చాకచక్యంగా ధైర్యంగా వినిపించి న్యాయస్థానాల చేతనే తెలంగాణ టైగర్ జనగామ సింహం పిలిపించుకొనబడిన వీరుడు అని ఆయన చెప్పారు నరరూప రాక్షసుడు విసునూరు దేశ్ముఖ్ రేపాక రామచంద్రారెడ్డి అతని తల్లి జానకమ్మ దొరసాని కబంధ హస్తాల నుండి జనగామ దేవరుప్పుల ప్రాంత ప్రజలకు విముక్తి కోసం సర్వం ధారపోసిన త్యాగశీలి నల్ల నరసింహులు అని ఆయన చెప్పారు అలాంటి మహనీయుని వర్ధంతి వేడుకలను ఈ ప్రాంతంలో మనం నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అలాంటి మహనీయుని వర్ధంతి సభను ఈ ప్రాంతం నుండి వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు



తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య బీసీ సంఘం రాష్ట్ర సెక్రెటరీ చంద్రశేఖర్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు చేను శ్రీనివాసులు మరియు రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశం యాదవ్ జిల్లా నాయకులు గిలగత్తుల రాము గౌడు రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమయ్య పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చింతకింది మురళి మహేశ్వరం జయచందర్ కందుకూరి ప్రవీణ్ మండల బీసీ సంఘం నాయకులు మెతుకు నరసింహ పోరెల్ల విప్లవ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వృత్తి విద్య ఉద్యోగ మేళా



**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):**సమగ్ర శిక్షా, వృత్తి విద్య విభాగం ఆధ్వర్యంలో ఎస్ పి డి నవీన్ నికొలస్ మార్గదర్శకత్వంలో ఎన్ ఎస్ యు ఎఫ్ వృత్తి విద్య పూర్వ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ మేళా నిర్వహించారు. 2015%-%16 విద్యా సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రంలోని 409 ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.ఈ ఉద్యోగ మేళాలో 1,200కి పైగా విద్యార్థులు పాల్గొనగా, 35




ప్రముఖ సంస్థలు ఉద్యోగావకాశాలు కల్పించాయి. వీరిలో 250 మందికి పైగా విద్యార్థులు ఎంపిక కాగా, 120 మంది విద్యార్థులకు ?15,000 నుండి ?27,000 వరకు వేతన ప్యాకేజీలతో ఉద్యోగ ఆఫర్ లెటర్లు అందించారు. అతిథులుగాఏ ఎస్ పి డి రాధా రెడ్డి , జెడి వెంకటనర్సమ్మ , వృత్తి రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేశ్వరరావు లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# 2 వీల్ చైర్లు, అన్నదానం చేసిన రాజమాత ఫౌండేషన్





**పోచారం నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో నీ అన్నోజిగూడ రాజీవ్ గృహ కల్ప వికలాంగుల కాలనీలో అర్హులైన ఇద్దరికీ వీల్ చైర్లు సమకూర్చారు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వికలాంగులు మాట్లాడుతూ రాజమాత ఫౌండేషన్ వారు మాకు అన్నివేళలా ఆదుకుంటున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి మనోజ్ రెడ్డి, టీం సభ్యులు శ్రీనివాసరెడ్డి, సింహ, పవన్, విజయ్, సాయి పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైన లక్ష దీపోత్సవం





**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం రాత్రి దీపారాధనతో ప్రారంభమై, శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. అనంతరం భస్మ లింగార్చన అదేవిధంగా మహా మంగళ హారతులు ఇవ్వడం జరిగింది.

లక్ష దీపోత్సవం కార్యక్రమంలో మొదటి రోజు అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# మల్లాపూర్ డివిజన్ నందీశ్వరాలయ దేవస్థాన నూతన కమిటీ ఏర్పాటు : నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లోని నందీశ్వరాలయంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో నందీశ్వరాలయ దేవస్థాన నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.నూతన అధ్యక్షులుగా పీజీ పీజీ.సుదర్శన్ ,ప్రధాన కార్యదర్శిగా కోయలకొండ రాజేష్ ,కోశాధికారిగా పొట్లచెరువు కృష్ణ ,ఉపాధ్యక్షులుగా తోట నవీన్ గౌడ్ లు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు,గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య సలహాదరులతో కలిసి నూతన కమిటీని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ముఖ్య సలహాదారులు నెమలి రవి కుమార్ ,భామిని అనంతరామ్ ,శ్రీహరి గౌడ్ ,పైళ్ల ప్రవీణ్ ,కమిటీ సభ్యులు సిహెచ్.మల్లేష్ ,నెమలి శ్రవణ్ ,తండా వాసు గౌడ్ ,గణేష్ ,తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,ప్రధాన అర్చకులు మనోజ్ లు పాల్గొన్నారు.


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మైనంపల్లి హను మంతరావు తో పాటు ప్రచారంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**జూబ్లీహిల్స్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనంపల్లి హనుమంత్ రావు , జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఆదివారం రహమత్ నగర్ డివిజన్ పరిధిలో పలు బస్తీలు, కాలనీలలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించగా, ప్రతి బస్తీలోనూ, ప్రతి ఇంట్లోనూ విశేష స్పందన లభించింది. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న తీరు చూసిన తర్వాత, ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గ గెలుపు ఖాయమని స్పష్టమవుతోందని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**తిరుమలగిరి,నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** సూర్యాపేటజిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన దాసగాని సత్తయ్య గౌడ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుండి అరవైవేల రూపాయల చెక్కుని కోలా రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్భంగా కోలా రమేష్ గౌడ్ మా ట్లాడుతూ తాటిపాముల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆప దలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామనీ అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహ కారంతోతుంగతుర్తిఎమ్మెల్యేమందు ల సామ్యూల్ నేతృత్వంలోఏఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని రమేష్ గౌడ్అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రూప్-2 ఉద్యోగులకు సన్మానం




**తిరుమలగిరి నవంబర్ 2 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రూప్ 2లో ర్యాంకులు సాధించి తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రాంతానికే వన్నెతెచ్చిన బుక్కా సారిక . మాత శిశు సంక్షేమ శాఖలో ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా మరియు ఎస్.కె యా కుబ్ పాషా అసిస్టెంట్ రిజిస్టర్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన వీరికి మెమొంటోలతో శాలువాలతో సన్మానించి మీరు ప్రజలకు సేవలు అందించాలని కోరారు అలాగే మీరు ఇంకా ఉన్నత జాబ్ గ్రూప్ వన్ లో కూడా ర్యాంకు సాధించాలని కోరుకుంటూ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్ ట్రెజరర్ బొడ్డు సుందర్ క్యాబినెట్ మెంబర్ మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్ మాజీ అధ్యక్షులు ఇమ్మడి వెంకటేశ్వర్లు మందడి పద్మా రెడ్డి కృష్ణమాచారి ఈ ప్రోగ్రాం దాత. గణేష్ . గిరి గౌడ్ బుక్క శ్రీనివాస్ చింతకింది మురళి తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ ఎంపీపీ సావిత్రి మల్లేష్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన మండల మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్ హైదరాబాదులోనీ మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని వారి సతీమణి ఉషమ్మను కూతురు వివాహం ఈనెల 7 వ తారీఖున శుక్రవారం జనగామ భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని వివాహానికి తప్పకుండా రావాలని వివాహ ఆహ్వానం పత్రిక అందజేశారు.

# పేదల సామాజిక భద్రత, ఆర్థిక భరోసాకు పింఛన్లు పంపిణీ..!

**నమస్తే హైదరాబాద్):** పేదల సామాజిక భద్రత, ఆర్థిక భరోసానే ప్రధాన లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ "ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నట్లు వెల్లడించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత, నేత కార్మికులతో పాటు సామాజికంగా వెనుకబడిన పలు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా రూ.4వేల నుంచి రూ.15వేల ఆర్థిక సాయం పింఛన్ రూపంలో లభిస్తుందన్నారు.

మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా నవంబర్ నెలకు సంభందించి 42,094 మందికి రూ.18,18,28,000లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

రెడ్డిగూడెం మండలంలోని 7,169 మందికి రూ.3,06,13,500లు
మైలవరం మండలంలోని 9,527 మందికి రూ.4,12,26,500లు,
జి.కొండూరు మండలంలోని 8,490 మందికి రూ.3,63,22,000లు,
కొండపల్లి మున్సిపాలిటీలో 5,236 మందికి రూ.2,30,73,000లు,
ఇబ్రహీంపట్నం మండలంలోని 4,755 మందికి రూ.2,04,82,500లు,
విజయవాడ రూరల్ మండలంలోని 6,917 మందికి రూ.3,01,10,500లు

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.దార్శనికులు సీఎం చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం పథకాలు వర్తింప చేస్తోందన్నారు. ఏపీకి పరిశ్రమలు భారీగా తీసుకువచ్చి ఇక్కడ విద్యా, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి, రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల ఏర్పాటుతో ఏపీ సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు.'ఎన్టీఆర్ భరోసా' రూ.4వేల నుంచి రూ 15 వేల వరకు పింఛన్లు పెంపుదల, 'దీపం 2.0' కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' కింద పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15వేలు, 'స్త్రీ శక్తి' కింద ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 'అన్నదాత సుఖీభవ' కింద రూ.20 వేల పెట్టుబడి సాయం, 'ఆటోడ్రైవర్ల సేవలో' కింద ఆటో సోదరులకు రూ.15 వేలు, 5 రూపాయలకే టిఫిన్, భోజనం అందించే 'అన్న క్యాంటీన్ల' పునరుద్ధరణ తదితర పథకాలు పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఉపయోగ పడుతున్నాయన్నారు. మొంథా తుఫానును కూడా కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా నల్ల శ్రీరాములు పుట్టినరోజు వేడుకలు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదివారం పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నల్ల శ్రీరాములకు శాలువా కప్పి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు . ఈ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 3 నవంబరు వినియోగదారుల దినోత్సవం

**వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు డివిజనల్ ఇంజనీర్**


**ఘట్ కేసర్ నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మండలం, 3 నవంబర్ 2025 విద్యుత్ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం వరకు కేకే గార్డెన్స్ ఎదురుగా నగరం నందు విద్యుత్ డివి ఇంజనీరింగ్ కార్యాలయం నందు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించబడును. అధికారులు మాట్లాడుతూ వినియోగదారులు కీసర డివిజన్ (ఘట్కేసర్, నారపల్లి, కీసరలో) ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలపాలని, వాటిని పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి



**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని రాష్ట్ర యువజన విభాగంనాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి, కొప్పుల కుమార్, గిల్బర్ట్ , సురేష్ నాయక్,ప్రవీణ్, పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ గారు మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, కార్తిక్ రెడ్డి లు పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# హరే రామ హరే కృష్ణ మహా మంత్రం ఉత్సవాలలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):**మల్లాపూర్ డివిజన్ ఎస్ వై సి మున్సిపల్ గ్రౌండ్ లో శ్రీ జగన్నాథ్ మహాప్రభూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న హరే రామ హరే కృష్ణ మహా మంత్ర ఉత్సవాలకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంద్రానగర్ కాలనీవాసులు





**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రామంతపూర్ ఇంద్రానగర్ మెట్ల గల్లికి మోక్షం ఎన్నో ఏళ్ల నుంచి రోడ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున సమస్య గురించి పరమేశ్వర్ రెడ్డి కి ఇంద్ర నగర్ కాలనీవాసులు తెలియజేశారు. వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి రూ. 30 లక్ష రూపాయలు సి సి రోడ్డు మంజూరు చేయించినందుకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఇంద్రనగర్ కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫిక్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆదినారాయణ గౌడ్, వెంకటేష్, సత్యనారాయణ, రాపోలు రాములు, గొంగిడి శ్రీకాంత్, పూస బాలరాజ్, పూస మల్లికార్జున్, షరీఫ్ బాయ్, గాయత్రి గౌడ్, అంబికా, శోభ, మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ రాజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త భాస్కర్, గరిక సుధాకర్, అశోక్, సూర్య, ఐకాన్ స్వామి, సాయి, బాలు, ముత్యాల బాబు, శగా శ్రీధర్ , విజయ్, అరుణ్ సాయి, విశాల్, స్టార్ అశోక్, మైనార్టీ స్టేట్ నాయకులు మహమ్మద్ నయీమ్, అబ్దుల్ మతిన్, తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమన్వయకమిటీ చైర్మన్ గా ప్రొఫెసర్ కోదండరాం ఎన్నిక







**హైదరాబాద్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ గా తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ ఎం కోదండరామ్ ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ సంఘాలు, తెలంగాణ టీజేఏసీ సంఘాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమకారులందరూ తమ ఆకాంక్షల సాధన కోసం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం కోదండరాం సార్ నేతృత్వంలో పనిచేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం తక్షణమే గుర్తింపునిస్తూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ నెలలో ఉమ్మడి పది జిల్లాలలో ఉద్యమకారుల సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించి జిల్లా స్థాయిలలో సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. డిసెంబర్ 3న శ్రీకాంతాచారి వర్ధంతి సభను ఎల్బీనగర్ లో ఉద్యమకారుల సమక్షంలో నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలలో హైదరాబాదులో రాష్ట్రస్థాయి ఉద్యమకారుల సదస్సు ఏర్పాటు చేయాలని ఈ సదస్సు తీర్మానించినట్లు కోదండరాం ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి తెలంగాణ ఉద్యమకారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశానికి ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించి మాట్లాడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, అమరవీరుల కుటుంబాలకు అండగా తదితర సమస్యలను ఈ కమిటీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఆయన వెల్లడించారు. ఈ సమన్వయ కమిటీ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుడు, జర్నలిస్టు ఏం .నరసయ్య అధ్యక్షత వహించగా వివిధ తెలంగాణ ఉద్యమ సంఘాల నాయకులు, టి జేఏసీ ప్రతినిధులు , ప్రజా సంఘాల నాయకులు కాచం సత్యనారాయణ, సుల్తాన్ యాదగిరి, రామగిరి ప్రకాష్, పూస శ్రీనివాస్, తెలంగాణ వెంకన్న, తుల్జా రెడ్డి, బండి రమేష్, కుమారస్వామి, లక్ష్మారెడ్డి, నిజ్జన రమేష్, అశోక్ రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్, తెలంగాణ కొమరయ్య, అంజిరెడ్డి, రూబీ, పాండు, శ్రీనివాస్, యాదగిరి, మల్లేష్, తోటనరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ షో చేశారు–. షర్మిల పొలాల్లోకి వెళ్లారు!



**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాను వల్ల పదిహేను లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారుల కంటే వేగంగా అంచనా వేసిన మాజీ సీఎం జగన్ రెడ్డి..వారిని పరామర్శించాల్సిన అవసరం లేదనుకుని బెంగళూరుకు వెళ్లిపోయారు. కానీ షర్మిల మాత్రం అలా అనుకోలేదు. ప్రెస్ మీట్లు పెట్టడం కన్నా నేరుగా జనాల్లోకి వెళ్తే మంచిదని చెప్పి.. ఆమె రంగంలోకి దిగిపోయారు. కృష్ణా జిల్లా బంటుమల్లిలో పంట నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి బాధలను తెలుసుకున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఓ ప్రతిపక్ష పార్టీ ఎలా చేయాలో అలా చేశారు. ఇప్పుడు అందరూ షర్మిల రాజకీయంతో జగన్ రాజకీయాన్ని పోలుస్తున్నారు. నలభై శాతం ఓటు బ్యాంకు ఉందని చెప్పుకునే జగన్ రెడ్డి వారి కోసం కూడా కనీసం పరామర్శకు రావడం లేదు. సాఫ్ట్ వేర్ ఉద్యోగికి ఉన్న టైమింగ్స్ లా..రాజకీయం చేస్తున్నారు. వారానికి మూడు రోజులు.. అందులో రెండు రోజులు రాకపోకలకు కేటాయిస్తున్నారు.తనను ఓడించిన వారి కోసం తాను పని చేయాల్సిన పని లేదని జగన్ అనుకుంటున్నారన్న బావన ఉంది. అయితే ప్రజాస్వామ్యంలో ప్రజలపై అలగడం అంటే చెరువుపై అలగడం లాంటిదేనని అనుకోవచ్చు. జగన్ అలాగే చేస్తున్నారు. కొద్ది రోజులు ఇదే తరహా రాజకీయం చేస్తే జగన్ కన్నా షర్మిల నయం అని వైసీపీ పార్టీ క్యాడర్ కూడా అనుకునే పరిస్థితి రావొచ్చు.

# మురుగు శుద్ధి ప్లాంట్ ను వేరే ప్రాంతానికి మార్చాలని ఉప్పల్ శివారు కాలనీవాసుల ఆందోళన

## -మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శివారు కాలనీలలో కొన్నిరోజులుగా ఉద్రిక్త వాతావ రణం నెలకొంది. ఉప్పల్ హిల్స్, కురుమన గర్, లక్ష్మీనర్సింహ్మాకాలనీల సమీపంలో నిర్మిస్తున్న మురుగు శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) నిర్మాణమే దీనికి ప్రధాన కారణం. స్థానికులు ఎస్టీ పీని తమ కాలనీల సమీపంలో నిర్మించవద్దని ఆదివారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మద్దతు ప్రకటించి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఇప్పటికే రకరకాల కాలు ష్యాలతో ఇబ్బందిపడుతున్నామని కాలనీలవాసులు ఆందోళన కార్యక్రమంలో నిరసనగలమెత్తారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలవాసులు, ప్రజాప్రతిని ధులుగా మేం ఎవరం అభివృద్ధిని, ఎస్టీపీ నిర్మాణాన్ని వ్యతిరే కించడం లేదని,కాలనీలవాసుల ప్రయోజనం దృష్ట్యా మూసీ సమీపంలో నిర్మించాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. రకరకాల కాలుష్యంతో ఇప్పటికే కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు దీనిని గుర్తించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి నాగరాజు, ఆకుల మహేందర్, నిరంజనా చారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు రూ 25,000 నష్టపరిహారం ఇవ్వాలి - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శొంఠి నాగరాజు










**నమస్తే హైదరాబాద్ :** పెడన నియోజకవర్గం అత్తమూరు గ్రామంలో నీట మునిగిన వరి పంటను రైతులను పరామర్శించిన వైఎస్ షర్మిల మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ శొంఠి నాగరాజు

పెడన నియోజకవర్గ ఇంచార్జి శొంఠి నాగరాజు ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

పెడన నియోజవర్గం బంటుమిల్లు మండలంలో పర్యటించి మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించారు. తుఫాను కారణంగా పంటల నష్టాన్ని పరిశీలించిన షర్మిలా రెడ్డి, తుఫాను రైతుల జీవితాలను పూర్తిగా తుడిచేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, ఎక్కడ చూసినా పంటలు నేలమట్టం అయ్యాయని, ప్రభుత్వం మాత్రం నష్టాన్ని దాచిపెడుతోందని ఆరోపించారు. రాష్ట్ర రైతులు అప్పుల్లో మునిగిపోయి ఉన్న సమయంలో తుఫాను మరింత ఇబ్బందులు తెచ్చిందని పేర్కొన్నారు.షర్మిలా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ అంచనా ప్రకారం వ్యవసాయానికి కేవలం 800 కోట్ల నష్టం జరిగినట్లు చెప్పడం అవాస్తవమని, నేలమీద పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంచనా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 నుంచి 22 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, అందులో వరి పంట 13 లక్షల ఎకరాలు, ప్రత్తి 3 లక్షల ఎకరాలు, వేరుశెనగ 1.5 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 2.5 లక్షల ఎకరాల్లో పూర్తిగా నాశనం అయ్యాయని వివరించారు. మొత్తం నష్టం దాదాపు 20 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని షర్మిలా రెడ్డి విమర్శించారు. రైతులు "నష్టం ఎక్కువ జరిగిందని" చెప్తే ప్రభుత్వం పరిహారం ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని భావించి ఉద్దేశపూర్వకంగా నష్టాన్ని తక్కువ చేసి చూపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. రైతు సమస్యలపై ప్రధాని మోడీ నోరు విప్పరని ఆమె అన్నారు. మోడీ రాష్ట్రానికి వస్తారు, ఫోటోలు దిగుతారు కానీ రైతుల సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడరని ఆమె మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన మద్దతుతోనే బీజేపీ నిలబడుతున్నా, రైతుల సమస్యలపై మాత్రం మోడీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

రైతు భీమా పథకం అంశంపై కూడా షర్మిలా రెడ్డి ప్రభుత్వాన్ని ఆడుకున్నారు. గత వైఎస్సార్‌సీపీ పాలనలో మూడు సంవత్సరాలు ఉచిత పంట భీమా అమలు చేయలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా రైతులకు ఉచిత భీమా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 80 లక్షల మంది రైతులు ఉన్నా, కేవలం 6 లక్షల మంది మాత్రమే భీమా పొందారని, మిగతా రైతులు అధిక ప్రీమియం కారణంగా దూరమవుతున్నారని ఆమె తెలిపారు. భీమా లేక రైతులు పూర్తిగా ఆర్థికంగా కూలిపోతున్నారని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున వైఎస్ షర్మిలా రెడ్డి పలు డిమాండ్లు చేశారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మళ్లీ గ్రౌండ్ లెవెల్‌లో వాస్తవ అంచనాలు చేయాలని, ప్రతి రైతుకీ ఎకరాకు. రూ 25,000 పరిహారం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం మొంథా తుఫానును జాతీయ విపత్తుగా ప్రకటించి జరిగిన నష్టాన్ని భరించాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 80 లక్షల మంది రైతులకు ఉచిత పంట భీమా పథకం వెంటనే అమలు చేయాలని, రైతులు కట్టే ప్రీమియాన్ని కూడా ప్రభుత్వం భరించాలని ఆమె పేర్కొన్నారు.పెడన నియోజకవర్గ ఇంచార్జి శొంఠి నాగరాజు మాట్లాడుతూ, మొంథా తుఫాను కారణంగా పెడన రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, ప్రతి రైతు కష్టానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. "రైతు పక్షం మాట్లాడేది ఇప్పుడు ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే" అని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటన సందర్భంగా వైఎస్ షర్మిలా రెడ్డి మరియు శొంఠి నాగరాజు తుఫాన్ బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు కష్టాన్ని రాజకీయాల కోసం వాడకూడదని, వాస్తవ నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# మొంథా తుఫాన్ ముంపు పైర్లని పరిశీలించిన నాయకులు




**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాన్ ముంపు పైర్లని పరిశీలించిన కోటప్రోలు కృష్ణ బి.జే.పి.రాష్ట్రపార్టీ అధ్యక్షులు మాధవన్ పిలుపుతో కైకలూరు నియోజకవర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం బి.జే.పీ.పార్టీ ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ముదినేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులని కలసి పైర్లు ని పరిశీలించారు రైతులు పైరులకి శక్తిమించి అధిక ఖర్చులు పెట్టి వ్యవసాయం చేస్తూన్న రైతుల నెత్తిపై రోకటి పోటులా భారమైందని, పొట్ట దశలో వున్న పైర్లు మరికొద్దీ రోజులలో పూర్తి స్టాయిలో ధాన్యంగా తయారయ్యే దశలో మోంధాతుఫాన్ తీవ్ర నష్టాన్ని కలిగించిందని, పైర్లు తయారయ్ ధాన్యం గా మారే దశలో,అంతరాయం ఏర్పడి ధాన్యంగా తయారవ్వక,తప్పలుగానే ఉంటున్నాయని,ధాన్యం తయారైయ్యే ఎదుగుదలకాకుండా తీవ్ర నష్టం వాటిల్లిందని, ముందు చూపుతో ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ రైతుల అవసరాన్ని గుర్తించి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసి పంట కాల్వలు,పొలాల్లోని నీరు బయటకు వెళ్లేలా మురుగు కాల్వలు పై పూడిక తీతలు తీయించి, గుర్రపు డెక్క, వ్యర్థాలను యంత్ర పరికరాలద్వారా,ఎన్.అర్.జీ.ఎస్. కూలీల ద్వారా తొలగించుట చేత తుఫాన్ నీరు నిల్వ ఎక్కువగా నిలవకుండా నీటి పారుదల జరిగిందని,రైతులకు పూర్తి స్తాయి నష్టం కలగకుండా మేలు జరిగిందని, ఇప్పటికి 15,000 హెక్టార్లు వ్యవసాయానికి సంబంధించి నష్టం వాటిల్లినదని, పైరు దశలో వున్న పొలాలలోని నష్టాన్ని కూడా గుర్తించి అందరి రైతులకి కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా పీ.ఏం.మోడీ ప్రవేశపెట్టిన పసల్ భీమా ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని, వ్యవసాయ అధికారులతొ మాట్లాడామని, కామినేని శ్రీనివాస్ పర్యటన లో అధికారులు తెలియచేసిన ప్రకారంగా యుద్ధ ప్రాతిపధికన చిన్నకొమ్మిలేరు డ్రైన్,,పెద్దగొనన్నూరు మెయిన్ డ్రైన్లను యంత్రపరికరాలద్వారా,,కూలీల ద్వారా పొలాల్లోని మిగుల నీటిని బయటకు కాలువల ద్వారా పంపించటానికి పనులు చేయిస్తున్నారని, ప్రతి రైతు,ప్రతి కౌలు రైతుకూ ఎన్.డీ.ఎ. పార్టీ నాయకులు,కార్యకర్తలు, అండగా నిలబడి అధికారులుకి తెలియచేస్తున్నారని,కోటప్రోలు కృష్ణ మీడియా ద్వారా తెలియచేసారు.ఈ కార్యక్రమం లో బి.జే.పి.నాయకులు,కార్యకర్తలు,రైతులు,కౌలు రైతులు,పాల్గొన్నారు

# విజయ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



**ఉప్పల్, నవంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** ఇటీవల జరిగిన హైదరాబాద్(సోమాజిగూడ) ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో రెండవసారి అధ్యక్షునిగా ఎన్నికైన గిరి విజయ్ కుమార్ రెడ్డిని ఆదివారం రాష్ట్ర యువ కాపునాడు ఉపాధ్యక్షుడు గడ్డం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న విజయకుమార్ రెడ్డిని జర్నలిస్టులు రెండోసారి ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటున్న విజయ్ కుమార్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయి ప్రతిభా పోటీలు:





**నమస్తే హైదరాబాద్ :** గత నెల 26 వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెడన మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో నియోజక వర్గ స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించినట్టు ఎంఈఓ 1 ఎన్ . సలోమి పేర్కొన్నారు. పెడన , బంటుమిల్లి, కృతివెన్ను, గూడూరు మండలము లలో ప్రభుత్వ పాఠశాలల్లో 8 వ తరగతి నుండి 10 వ తరగతి లోపు మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. వీరిలో ప్రథమ స్థానంలో పి. చాందిని ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటముల, పెడన), ద్వితీయ స్థానంలో బి. సువర్షిక ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పెద తుమ్మిడి , బంటుమిల్లి) తృతీయ స్థానంలో ఎండి . సఫా మెహేజబీన్ ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చినపాంద్రక, కృతివెన్ను) లు నిలిచినట్లు ఎంఈఓ 2 వై వి హరనాథ్ తెలిపారు.న్యాయ నిర్ణేతలుగా పెడన జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆర్ . రాజ్యలక్ష్మి, కె. రాజ్యలక్ష్మి, బంటుమిల్లి అధ్యాపకులు కె. జనార్ధన్ లు వ్యవహరించారు. నియోజక వర్గ స్థాయిలో నిలిచిన విజేతలు జిల్లా స్థాయి పోటీలకు హాజరుకావాల్సి ఉన్నదని ఎంఈఓ అన్నారు.

# రాజధానిలో దంచి కొట్టిన వాన



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను మరోసారి భారీ వర్షం ఇబ్బందుల పాల్జేసింది. ఆదివారం సాయంత్రం సుమారు 20 నిమిషాల పాటు ఆగకుండా దంచికొట్టింది. ఉదయం నుంచి పొడి వాతావరణం ఉన్నప్పటికీ.. సాయంత్రం భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాను ప్రభావంతో గత నెల 28న రాత్రి నుంచి 29వ తేదీ రాత్రి వరకు తెరిపిలేకుండా భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో మరోసారి భారీ వర్షం అవస్థలు సృష్టించింది. ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, మాసబ్‌ట్యాంక్, ఖైరతాబాద్, పంజాగుట్ట, చిక్కడపల్లి, సికింద్రాబాద్, బేగంపేట్, మియాపూర్, లింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లపై వరద ప్రవహించడంతోపాటు గుంతల్లో నీరు నిలిచిపోయింది. మాసబ్‌ట్యాంక్ బంజారాహిల్స్ మార్గంలో, జూబ్లీహిల్స్ నుంచి మాదాపూర్, హైటెక్‌సిటీ రోడ్డులో, మెహిదీపట్నం-అమీర్‌పేట్, ఉప్పల్-నాగోల్ మార్గాల్లో, మియాపూర్‌లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కేవలం ఇరవై నిమిషాల పాటు కురిసిన వర్షానికే అమీర్‌పేట్, బేగంపేట్, సికింద్రాబాద్‌లోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. నగరంలో మరో రెండు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు, ఐపిఎస్.,

### ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ , ఇతర పోలీసు అధికారులు.















**నమస్తే హైదరాబాద్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయ పోలీస్ పెరేడ్ మైదానం నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., హాజరుఅయి విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి వి నాయుడు , అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ సత్యనారాయణ , బందరు డిఎస్పి సిహెచ్ రాజా , పట్టణ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు, ఆర్ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు

ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మచిలీపట్నం పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనకు ఉంచిన ఆయుధాలను తిలకించారు.

ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు శాంతిభద్రతలు కాపాడటానికి,సంఘవిద్రోహశక్తులను నిరోధించడానికి వినియోగించే అత్యాధునిక ఆయుధాలు, ఏకే-47, మెషిన్ గన్లు, రివాల్వర్లు పిస్టల్ లు, గ్రేనేడ్లు, టియర్ గ్యాస్ షెల్, వైర్ లెస్ సెట్, డిహెచ్ఎండి, హెచ్ హెచ్ఎండి, బాంబు డిస్పోజల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, నేరం జరిగినప్పుడు క్లూస్ టీం ఏ విధంగా ఆధారాలు సేకరించేది, వారి దర్యాప్తులో ఉపయోగించే పరికరాలు, వైట్ కలర్, లోన్ యాప్, ఓటిపి వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐటి వింగ్ సిబ్బంది ప్రదర్శించిన పోస్టర్లు,డాగ్ స్క్వాడ్ వారు వినియోగించే పరికరాలు, పోలీసు జాగిలాలు, సమాచారం కోసం ఉపయోగించే మ్యాన్ ప్యాక్, మొదలగు వాటి పని తీరు గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించడం జరిగింది. ఎస్పీ స్వయంగా వివిధ రకాల ఆయుధాల పనితీరు ఏ విధంగా ఉండేది, వాటిని ఎలా హ్యాండిల్ చేయాలి మొదలైన విషయాలను విద్యార్థులకు వివరించారు. కొన్ని ఆయుధాలను ఎస్పీ స్వయంగా టార్గెట్ పై ఉపయోగించి అవి ఎలా పని చేస్తాయి, వాటితో జనసమూహం అధికంగా గుమిగూడినప్పుడు ఏ విధంగా చెదరగొట్టవచ్చు అనే విషయాలు విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శించారు. అంతేకాక శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా ఉపయోగించే వజ్రా వాహనాన్ని ఏ విధంగా ఉపయోగిస్తారు, దానిని ఫైర్ చేసినప్పుడు దాని యొక్క ప్రభావం ఏ విధంగా ఉంటుందో ఎస్పీ స్వయంగా చూశారు.విద్యార్థులు ఆద్యంతం ఆసక్తితో మరిన్ని ప్రశ్నలు అడిగి వాటి గురించి అదనపు సమాచారం తెలుసుకున్నారు.విద్యార్థిని, విద్యార్థులు వాటి పని తీరు తెలుసుకొని, ఆనందం వ్యక్తం చేసారు.జిల్లాఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ. ప్రజల రక్షణ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ శాఖ యొక్క విధి నిర్వహణ, వారు విధుల్లో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలు గూర్చి ప్రజలకు తెలుసుకోవాలని ఉచ్చుకత ఉంటుందని, అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్ని రకాల ఆయుధాలు వాటి యొక్క పనితీరును ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. వీటిని విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు.పోలీసులు వారి యొక్క విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల వాహనాలు, అన్నింటిని పరిశీలించారు. పోలీస్ జాగిలాలు యొక్క ప్రదర్శన ఆద్యంతం విద్యార్థులను ఆకట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల వరి పొలాలను పరిశీలిస్తున్న కాగిత











**నమస్తే హైదరాబాద్ :** పెడన నియోజకవర్గంలో గూడూరు మండలం కంచకోడూరు గ్రామం మరియు కృత్తివెన్ను మండలంలో పలు గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తూ, తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలిస్తూన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి అవసరమైన సహాయ చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని భరోసా కల్పించరు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

### నెలలో మొదటి తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నాం - మంత్రి కొల్లు రవీంద్ర



**నమస్తే హైదరాబాద్ :** దేశంలోనే అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, పేదల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

మచిలీపట్నం మండలం, పెదపట్నం గ్రామంలో శనివారం ఉదయం మంత్రి పింఛన్లు పంపిణీ చేశారు. కొన్నేళ్లుగా పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన గ్రామానికి చెందిన దాసి గంగా భవాని అనే మహిళకు మంత్రి రూ.15 వేల పింఛను అందించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ నెలలో మొదటి తేదీనే పింఛన్లు అందిస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రూ.70తో పింఛన్ల కార్యక్రమానికి నాడు శ్రీకారం చుట్టారని, దానికి కొనసాగింపుగా 2014 - 2019 టిడిపి ప్రభుత్వ పరిపాలన కాలంలో రూ.200 ల పింఛన్ మొత్తాన్ని ఒకేసారి రూ.2 వేలకు పెంచిన ఘనత నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పేదవాళ్లను ఆర్థికంగా ఆదుకుందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న అభాగ్యులకు రూ.15 వేలు పింఛన్ అందించి వారి జీవితాలకు అండగా నిలబడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 64 లక్షల మందికి ప్రతి నెల ఒకటవ తేదీనే ఇంటింటికి పించను అందిస్తున్నామని, దీనికోసం సంవత్సరానికి దాదాపు రూ.35 వేల కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలో 18,297, గ్రామీణ ప్రాంతంలో 11,749 పింఛన్దారులకు ప్రతి నెలా వారి చేతికి సకాలంలో అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి నెల మొదటి రోజునే నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇంటి వద్దనే వారికి పింఛను అందిస్తున్నామని అన్నారు.

అనంతరం ఆయన సముద్ర తీరం దగ్గర ఉన్న గొల్లగూడెం గ్రామాన్ని సందర్శించి తుపాను సమయంలో అంతా సురక్షితంగా ఉన్నారా. అంటూ ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు రావడం లేదని, తమ గ్రామం మధ్యలో ఉన్న చెరువుకు ర్యాంప్ నిర్మించాలని, సముద్రపు పోటునీరు గ్రామంలోనికి రాకుండా చుట్టూతా కరకట్ట నిర్మించాలని కోరారు. 15 రోజులకొకసారి తప్పనిసరిగా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆయా పనుల నిర్మాణాలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.మంత్రి వెంట ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గోకవరం పిఎసిఎస్ ప్రెసిడెంట్ మీనవల్లి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ చేబోయిన సత్యం, మధు, గడిదేసి రవి, దాసి విజయకుమార్ తదితర కూటమి నాయకులు, మచిలీపట్నం నార్త్ మండల తహసిల్దార్ నాగభూషణం, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీ.ఎం.చంద్రబాబు నాయుడు చేతులమీదుగా మెమోంటో తీసుకొన్న ముదినేపల్లి తాహసీల్దార్ ఎస్.లతీఫ్ ఫాషా

**నమస్తే హైదరాబాద్** మొంతా తుఫాన్ వల్ల ముదినేపల్లి మండలం లో పునరుద్ధరణ పనులను మరియు పునరావాస కార్యక్రమాలు చేయడంలో మన మండలం లో అందరూప్రత్యేక అధికార సీ.ఈ.ఓ.మరియు జడ్.పీ. ఏలూరు జిల్లా వారి ఆధ్వర్యంలో మరియు అర్.ఐ.ఓ. ఇంటర్మీడియట్ విద్య ఏలూరు వారి ఆధ్వర్యంలో అధికారులు అందరూ మంచి కర్తవ్య నిర్వహణ చేసినందున,మరియు సదరు విషయం ప్రజలకు చేరువ చేసి ప్రభుత్వ అధికారుల కి సహాయ సహకారాలు అందించిన ముదినేపల్లి మండల మీడియా మిత్రులకు నా ధన్యవాదాలు.ముదినేపల్లి మండలంనకు ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ వారి చేతుల మీదుగా ఈ రోజున ఉదయం 9.00 గంటల సమయంలో మెమెంటో తీసుకొన్న సందర్భముగాఅందరూ అధికారులకు మరియు మీడియా మిత్రులకు,మోంధా తుఫాన్ సహాయాక చర్యలలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు,నాయకులు,కార్యకర్తలకు,ప్రజలకు ముదినేపల్లి మండల తహాసీల్దారు ఎస్.లతీఫ్ ఫాషా ధన్యవాదాలు తెలియచేసారు.




# మీకు తెలుసా ? 161 ఏళ్ళ క్రితం మచిలీపట్నంలో మొత్తం 65 వేలమంది జనాభాలో 30 వేలమంది జలసమాధి అయ్యారు !!










**నమస్తే హైదరాబాద్ :** మొన్న మోంథా తుఫాను మచిలీపట్నం తీరానికి అత్యంత సమీపంగా 60 కిలోమీటర్ల దూరం వరకు వచ్చి అంతర్వేది ప్రాంతానికి ఎందుకు వెళ్లిపోయిందో తెలుసా ? అలాగే 1977 నవంబర్ 19 న భయంకర ఉప్పెన మచిలీపట్నానికి కాక దివిసీమ వైపునకు మరలిపోయిందో ఊహించగలరా ? ఒక చేడు మరో మంచికి కారణమైంది. మచిలీపట్నం సముద్ర తీరం వెంబడి శాతాబ్దంన్నర క్రితం ఏర్పడిన భారీ ఇసుక మేటలు నేటికీ తీర రక్షణకు పెట్టని కోటలు మాదిరిగా మారెయి.

నౌకా వ్యాపారం లో నాడు అగ్రగామిగా, దక్షిణ భారతదేశం లోనే ముఖ్య ఓడరేవు ప్రాంతంగా విరాజిల్లుతున్న బందరు రేవు పట్నం 1864 నవంబర్ 1 వ తేదీ అర్ధరాత్రి విరుచుకుపడిన భయంకర ఉప్పెనలో చిగురుటాకులా వణికిపోయింది.

ఆ ఉప్పెన కారణంగా బందరు సముద్రతీరంలో భారీ ఇసుకమేటలు వేయడంతో బందరు నౌకాయానంకు చరమగీతం పాడినట్లైంది..

ఆ తర్వాత కాలంలో తీరం సరైన లోతు లేనందున భారీ ఓడల రాకపోకలు నాటి నుండీ మహా కష్టమైంది.. ఇసుకమేటలు బందరు పోర్టుకి శాపం అయింది.

దీంతో బ్రిటిష్ వాళ్ళు ఈ పోర్టు కార్యకలాపాలు మద్రాసుకు ...కలకత్తాకు తరలించిన దురదృష్టకరమైన రోజు ఈ విషాదకరమైన రోజునే బందరు అభివృద్ధి కుంటుపడింది. పరాయి పాలనలో ఒక మెట్రో నగరం మాదిరిగా వెలిగిన బందరు అభివృద్ధి క్రమేపి కుంటుపడిందని చెప్పవచ్చు.ఆనాటి నుండే ఎందరో నేతలకు మచిలీపట్నం అంటే మహా చులకన భావం మొదలయింది.. సరిగ్గా 89 ఏళ్ళ క్రితం... 1936 నాటి ఆంధ్రభూమిలో ఈ ఉప్పెన గురించి ఒక కథ ప్రచురించారు. ప్రెస్ అకాడమీ వారి సౌజన్యంతో ఆ వివరాల్లోకి ఇప్పుడు తొంగి చూద్దాం. సరిగ్గా 161 సంవత్సరాల కిందటి నాటి బందరు ఉప్పెన గురించి మనలో చాలా మందికి తెలియదు. రక్తాక్షి నామ సంవత్సరం1864 నవంబర్ 1 వ తేదీన బందరులో సముద్ర కెరటాలు 13 అడుగుల ఎత్తున ఎగసిపడి , 780 చదరపు మైళ్ళ పరిధిలో ఆ ఉప్పెన తీర ప్రాంతం పై కరాళ నృత్యం చేసింది.. ప్రాణ..ఆస్తి తీవ్ర నష్టం కల్గించింది .నాడు బందరు పట్టణంలో 65 వేల మంది జనాభా ఉండగా అందులో 30 వేల మంది తమకేమి జరుగుతుందో తెలిసేలోపు ఆ కాళరాత్రి జలసమాధి అయ్యారు. సముద్రం తీరాన్ని దాటి, 17 మైళ్ళు ఊళ్ళపై చొచ్చుకొచ్చి, జనావాసాలని ముంచివేసింది. నేటి కాలేఖాన్ పేట ప్రాంతంలోని శివగంగ బ్రాహ్మణ అగ్రహారంలో 700 మంది ప్రజలు నివసించేవారని ఉప్పెన అనంతరం 630 మంది సముద్రపు రాకాసి అలలలో కొట్టుకుపోయి కేవలం 70 మంది మాత్రమే అక్కడ మిగిలేరని చరిత్రలో లిఖితమైంది. . ఇక చింతగుంటపాలెంలో పురుషోత్త సోమయాజి శర్మ అనే ఒకాయన సముద్ర కెరటాలకు ఎక్కడికో చాలా దూరం కొట్టుకొనిపోయి ఒక తాటిచెట్టుపై మొవ్వలో చిక్కుకొని తర్వాత రోజున తాడిచెట్టు దిగివచ్చి అతి కష్టం మీద తన స్వస్థలానికి చేరుకున్నాడని నాడు ప్రజలు చెప్పుకొనేవారు.

బందరులో కోటావారితుళ్ళా సెంటర్ పాత దుర్గామహల్ (ప్రస్తుత యాక్సెస్ బ్యాంకు వద్ద) కాంద్రేకుల జోగి జగన్నాధ పంతులు మేడ ( డిసెంబర్ 26 వ తేదీ 1988 వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంగా ఆ పురాతన మేడ కొనసాగింది. దివంగత శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా హత్య అనంతరం జరిగిన అల్లర్లలో ఈ భవనానికి కొందరు దుండు నిప్పు పెట్టి తగలబెట్టారు )

ఆ పంతులు మేడలో ఉప్పెన రాత్రి వందమందికి పైగా ప్రజలు తల దాచుకొని తమ ప్రాణాలను రక్షించుకొన్నారు. నాటి బ్రిటిష్ అధికారి జిల్లా కలెక్టర్ థారన్ హిల్ ఉప్పెన అనంతరం చేసిన సేవలు ఎంతో చిరస్మరణీయం. ఆయన ఆధ్వర్యంలో ఆంగ్లేయ అధికారులు తమ పోలిసు సిబ్బందితో కొన్ని బృందాలుగా ఏర్పడి పట్టణమంతా ఉన్న శవాలగుట్టలను ..పశువుల కళేబరాలను ఎక్కడికక్కడే భూమిలో పూడ్చిపెట్టారు...ఎడ్మన్డ్ షార్కి తమ పాఠశాలకు చెందిన 30 విద్యార్థినులు సముద్రంలో మునిగిచనిపోగా.. వారినందరిని ఆ సమీప ప్రాంతంలో ఖననం చేశారు. 50 ఏళ్ల క్రితం వరకు ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద మట్టి గుట్టలు కనబడేవి.. విషయం తెలియని చాలా మంది ఆ మట్టిని తమ ఇళ్ళను మెరకు చేసుకునేందుకు ఎడ్ల బండ్లలలో ట్రాక్టర్లలో తరలించుకోన్నారు.. ఆ మట్టిని తవ్వే టప్పుడు తమకు మానవ కళేబరం తాలూకా కొన్ని ఎముకలు కూడా దొరికాయని అక్కడి స్థానికులు చెబుతుంటారు ( అది ప్రస్తుతం రైలుపేట ఎలిమెంటరీ పాఠశాల సమీపంలో నోబుల్ షా ర్కి మెమోరియల్ మునిసిపల్ పార్కుగా ఆధునీకరించబడింది) ఆనాటి ఘోర దుర్ఘటనలో పట్టణ పొలిమేర్లలో అంతిమ సంస్కారాలకు నోచుకోని అనేక శవాలు గుట్టువులుగా మిగిలిపోయాయి. మానవ కళేబరాలను పీక్కుతినేందుకు వందలాది రాబందులు ఎక్కడి నుంచో గుంపులు గుంపులుగా ఆకాశం నుంచి కిందకు వాలిన భీకర దృశ్యాలు చూసి ఎందరో మానసికంగా చలించిపోయారు. .. ఇంతటి ఉప్పెనలో ఏదోరకంగా బతికిన కుక్కలు సైతం శవాహారంకు ఆనాడు అలవాటుపడ్డాయట ...నేడు మాచవరం సమీపంలో నేటి డీ మార్ట్ సమీపంలో గల 1809 సంవత్సరం నుంచే ఉన్న చారిత్రాత్మక సెయింట్ మేరీస్ చర్చి ( ఇంగ్లీష్ చర్చి ) ఆ ఉప్పెన విలయతాండవంకు సజీవ సాక్ష్యంగా నిలిచింది. అక్కడకు వ్యాపించిన సముద్రపు నీరు చర్చి గోడలు ఎనిమిది అడుగుల మేర ప్రవహించిందని నాటి తరం పెద్దలు చెప్పుకొన్నారు..

ఈ చర్చ్ గోడలకు ఇప్పటికీ ఆ ఉప్పునీటి చారిక స్పష్టంగా కనబడుతుంది. ఆ ప్రదేశమతా సున్నం ఎంత పులిమినప్పటికీ ఇప్పటికి ఆ చార స్పష్టంగా కనబడుతూనే ఉంటుందని కొందరు స్థానికులు అంటుంటారు. 1864 నవంబర్ 1 వ తేదీన సంభవించిన ఉప్పెన అనంతరం ఎన్నో దుష్పరిణామాలు చోటు చేసుకున్నాయి. బందరు పరిసర ప్రాంతాలపై సముద్రపు నీరు ప్రవహించిన కారణంగా వ్యవసాయ భూములు అన్నీ దాదాపు చౌడు బారిపోయాయి.

నూతులలో తీయని నీరు సైతం ఉప్పునీరుగా మారిపోయాయి. ఆనాడు ప్రజలకు గుక్కెడు తాగునీరు దొరకడం ఎంతో కష్టమైంది. నాడు మానవత్వం కల్గిన కొందరు వ్యాపార సామాజిక వర్గాలు ప్రజల తాగునీటి అవసరాల కోసం 17 వేల రూపాయలు విరాళంగా సేకరించారు.

ఆ మొత్తాన్ని నాటి జిల్లా కలెక్టర్ థారన్ హిల్ కు అందించారు. ఆయన మరో 30 వేల రూపాయలను ప్రభుత్వం నుంచి సమీకరించి మొత్తం 47 వేల రూపాయులను వెచ్చించి నాటి నాగులేరు ( ఇప్పటి ఖాలేఖాన్ పేట మంచినీటి కాలువ ) నుంచి కోనేరు సెంటర్ వరకు భూగర్భ తాగునీటి పైప్ లైన్ నిర్మించారు. అప్పట్లో ఆ కోనేరు నీరే టౌన్ ప్రజానీక%శీ% మొత్తం తాగునీటి అవసరాలను తీర్చింది. మచిలీపట్నం కోనేరు సెంటర్ కు అంతటి ఘన చరిత్ర ఉంది. అలా ఏర్పడిన కోనేరు కూడలి ఇప్పుడు కొందరు అజ్ఞానులకు మూత్ర విసర్జన కేంద్రంగా మారడం ఎంతో బాధాకరం.

ఆనాటి ఉప్పెనలో వేలాదిమంది జలసమాధి కాగా,అంతటి ఘోర విషాదంలోనూ కొందరు స్వార్ధపరులు ధనవే పరమావధిగా భావించి ఉప్పెనలో చనిపోయినవారి భౌతికకాయులపై బంగారం వేట కొనసాగించిధన పిశాచాలుగా అవతారమెత్తారట..సముద్రం నీటిలో ఊపిరాడక అర్థంతరంగా ఆయువు తీరిన మృతుల శరీరాలపై బంగారు ఆభరణాలు సేకరించే పనిలో నాడు కొన్ని కుటుంబాలు అదే అన్వేషణలో నిమగ్నమైయ్యారంట .వీరు అప్పట్లోనే బస్తాల కొద్ది బంగారం శవాలపై సేకరించి వాటిని కరిగించి బంగారు ఇటుకలుగా మార్చి రహస్యంగా తమ ఇంటి గోడల్లో దాచుకున్నరని పెద్దతరం వృద్దులు తమ సంతతికి తెలిపారు. మృత కళేబరాల మీద కనకం సేకరించిన వారే మచిలీపట్నంలో తర్వాత కాలంలో అత్యంత ధనవంతులుగా రూపాంతరం చెందారని అప్పట్లో పెద్దలు తమ పిల్లలకు కథలు కథలుగా చెప్పుకొన్నారు , అయితే , విషాదం లోనూ పాపపుణ్యాలు నమోదు చేసే భగవంతుని దృష్టి వారిపై తీవ్ర ఆగ్రహజ్వాలగా మారిందా ? .లేక ప్రకృతి విపత్తులో చనిపోయినవారి ఉసురో తగిలిన కారణంగానో బంగారం భారీ ఎత్తున సేకరించుకున్న ఓ కుటుంబంలో ఒక వింత శాపం మూడు తరాల పాటు కొనసాగిందట.. పసిడి చోరీ సంబంధిత వ్యక్తికి భోజనం చేస్తుంటే కంచంలో అన్నం పురుగులు మాదిరిగా లుకలుకలాడుతూ కనిపించేదని దాంతో ఆయన కళ్ళకు గంతలు కట్టుకొని ఎంతో కష్టంగా ఆహారం తీసుకొనేవారని ఆనాడు బందరులో చెప్పుకొనేవారు. 1864 నవంబర్ 1 వ తేదీ ఉప్పెన అనంతరం ఎందరో తమ ఆస్తులను ఎంతో చవగ్గా అమ్ముకొని బందరును విడిచి వేరే ప్రాంతాలకు తరలిపోయారు. సృష్టికర్త తన ఆగ్రహంకు జాలి పడి బహుశా సహజమైన సముద్ర తీరం వెంబడి భారీ చెలియలకట్ట రక్షణ ఏర్పాటుచేశారని కొందరు అంటుంటారు. మీరు గూగుల్ మ్యాప్ ను పరిశీలిస్తే, సముద్రం అంచున తెల్లటి ఇసుక మేటలు ఈనాటికి పరిశీలించవచ్చు. ఆనాటి విషాదం అత్యధికులకు నేటికీ తెలియదు. రెవిన్యూ రికార్డులలో సైతం బందరు ఉప్పెన నష్టం నమోదైంది. మరో చారిత్రాత్మక స్థూపం ఈ ఘోరానికి సాక్ష్యంగా నేటికీ నిలిచింది. పరాయి పాలకులైన ఒక బ్రిటిష్ అధికారి తన కుటుంబం జలసమాధి కావడం దానితో పాటే నాటి ఉప్పెనలో మృతి చెందిన 30 వేల అమాయక ఆత్మలకు శాంతి కలగాలని బందరుకోట రోమన్ కాథలిక్ మిషన్ సెమెట్రీ లో ఒక భారీ స్థూపం నిర్మించారు. దానిని నేటికీ మీరు వీక్షించవచ్చు. భావి తరాల ప్రజల అవగాహన కోసం దానిపై నాటి ఘోరకలిని వర్ణిస్తూ ఇంగ్లీష్ లో ఒక శిలాఫలకం ఆ స్థూపంలో పొదిగారు. నేటికీ ఆ నిర్మాణం నాటి ప్రకృతి శాపంను నేటికీ గుర్తు చేస్తూనే ఉంటుంది. ఆ దుర్ఘటనలో 30 వేలమంది చనిపోగా ,ప్రాణాలు దక్కించుకున్న 35 వేలమంది తాలూకా వారసులు కనీసం పట్టుమని పదిమందైన బందరుకోట ప్రాంతానికి వెళ్లి 30 వేలమంది ఆత్మలకు ఒక నివాళి ప్రకటించడమో లేక ఒక ఒక్క పుష్పగుచ్ఛమైన ఆ స్తూపం ముందు ఉంచకపోవడం ఎంత బాధాకరమో కదూ ?

# కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చెయ్యాలి - మంత్రి కొల్లు రవీంద్ర




**నమస్తే హైదరాబాద్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్రంలో పవిత్ర స్నానమాచరించే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు.

శనివారం నాడు నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో మంత్రి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహీద్ తో కలసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కార్తీక పౌర్ణమి - సముద్ర స్నానం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్తీకమాసం చాలా పవిత్రమైనటువంటి మాసం అని అందులో కార్తీక పౌర్ణమికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఈనెల 5వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ సముద్రస్నానాలు ఆచరిస్తారన్నారు. కొన్ని సంప్రదాయాలు ఆనవాయితీగా ఆచరిస్తుంటారన్నారు. అలాగే మచిలీపట్నంలో పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు కూడా మొదలయ్యాయన్నారు. పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాలకు, సముద్ర స్నానానికి వస్తుంటారన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సజావుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు.

గత సంవత్సరం సముద్ర స్నానాలకు లక్షకు పైగా భక్తులు వచ్చారన్నారు. ఈసారి అంతకుమించి వచ్చినా వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. భక్తుల రాకపోకలకు అవసరమైనన్ని ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. మంగినపూడి బీచ్ వద్ద భక్తులకు అవసరమైన మంచినీరు, మరుగుదొడ్లు తదితర కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందుకోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు పనిచేయాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాకపోకలకు ఎలాంటి అంతరాయము కలగకుండా నియంత్రించేందుకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ దేవాలయాల నుండి పులిహోర వంటి ప్రసాదాలను తీసుకుని వచ్చి మంగినపూడి బీచ్ వద్ద భక్తులకు పంపిణీ చేయాలన్నారు. చిన్నపిల్లలకు తప్పిపోకుండా ఇదివరకు లాగా చేతికి టాగులు వేయాలన్నారు. వారికి వేడి వేడి పాలు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్తీక పౌర్ణమి రోజున సముద్ర హారతి తెల్లవారుజామున 4.30 ం-5 గంటల మధ్య మొదలవుతుందన్నారు. గంగానది లో గంగా హారతి, కృష్ణా నదిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పవిత్ర సంగమం లో నిర్వహించే కృష్ణా హారతి, గోదావరిలో అఖండ హారతి నిర్వహించే విధంగా మంగినపూడిలో కూడా అటువంటి హారతి కార్యక్రమం నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు.


జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని చాలామంది భక్తులు పవిత్ర స్నానాల కోసం మంగినపూడి సముద్రతీరానికి తరలివస్తారన్నారు. సముద్ర స్నానాల కోసం 1 లక్ష మంది భక్తులు వచ్చే ఆనవాయితీ ఉందన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాల్సి ఉందన్నారు. వచ్చే భక్తులకు మంచినీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం ప్రసాద వినియోగం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేయాలన్నారు. అలాగే సముద్రునికి సముద్ర హారతి కార్యక్రమాన్ని కూడా సజావుగా నిర్వహించాలన్నారు. సముద్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో భాగంగా గజ ఈతగాళ్లను, పడవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సముద్రంలో లోపలికి వెళ్లకుండా కొద్ది దూరంలోనే సరుగుడు కర్రలతో అడ్డుకట్ట వేయాలన్నారు. భక్తులు వాటిని దాటిముందుకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. మంగినపూడి బీచ్ వద్ద పారిశుధ్యం ఏర్పాట్లు సజావుగా జరగాలని ఎప్పటికప్పుడు చెత్తా చెదారాలను తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. వీలైనంత ఎక్కువగా చెత్త బుట్టలను, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. చెత్త వస్తువులను ఎక్కడపడితే అక్కడ భక్తులు వేయకుండా చెత్తబుట్టలోనే వేయాలని మార్గ నిర్దేశం చేయాలన్నారు. సముద్ర తీరాన అంగళ్లను జాతీయ పతాకం యివతలే ఉండేటట్లు గట్టిగా పర్యవేక్షించాలని, ఎక్కడ కూడా ప్లాస్టిక్ వాడకం లేకుండా చూడాలని సూచించారు. మొబైల్ మరుగుదొడ్లను ప్రత్యేకించి అవసరమైనన్ని ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో నిలిచి ఉన్న వర్షపు నీటిని తోడేందుకు గల్ఫర్ యంత్రాలను రప్పించాలన్నారు. ఆర్డిఓ, డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ కలిసికట్టుగా మంగినపూడి బీచ్ ను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సముద్రునికి హారతి ఇచ్చేందుకు వేద పండితులను సిద్ధం చేయాలన్నారు. సముద్ర తీరంలో ఎలాంటి చీకటి లేకుండా విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలన్నారు. సముద్ర తీరాన భక్తులు పాటించవలసిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు తెలియ చేసేందుకు పి.ఎ. సిస్టం సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు దుస్తులు మార్చుకొనుటకు ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేయాలన్నారు. బీచ్ కు వెళ్లే రహదారిలో గుంతలు పడి ఉంటే వాటిని వెంటనే పూడ్చాలన్నారు. భక్తులకు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే చూసేందుకు మూడు చోట్ల ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సును సిద్ధంగా ఉంచాలన్నారు.శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో మంచినీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లతో పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నగరం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా ఆర్టీసీ బస్సులను మంగినపూడి బీచ్కు నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు సామర్థ్యానికి మించి అధిక లోడుతో భక్తులను తీసుకొని రావద్దని, అధిక ధరలు వసూలు చేయరాదని ముందుగానే వారికి తెలియజేయాలన్నారు.జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అవసరమైన మేరకు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలకు, సముద్రంలో ప్రమాదాల నివారణకు ఎలాటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. సముద్రంలో భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా పోలీసులు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామన్నారు. సీసీ కెమెరాలు, ఫాల్కన్ వాహనము ఏర్పాటు చేసి ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన వెంటనే పసిగట్టి నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల నిలుపుటకు సరైన పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా పర్యవేక్షిస్తామని, గతంలో కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు,మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల ఎస్ ఈ లు రమణ రావు, సత్యానందం, సోమశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేష్ ,రవాణా అధికారి శ్రీనివాస్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డీఎస్పీ రాజా, తదితర అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## 'నా అభిమానులకు అంకితం'..

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కీర్తి కిరీటంలో మరో అవార్డు చేరింది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2025లో అల్లు అర్జున్ మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'ఇంతటి అద్భుతమైన గౌరవం ఇచ్చిన దాదాసాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్ర అవార్డుల జ్యూరీకి ప్రత్యేక ధన్యవాదాలు. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇతర విభాగాల విజేతలకు నా హృదయపూర్వక అభినందనలు. నిరంతర నాపై ప్రేమాభిమానాలు కురిపిస్తోన్న అభిమానులకు, ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు%ొ% ఈ అవార్డును నా అభిమానులకు వినయంగా అంకితం చేస్తున్నాను' అని తన ఆనందానికి అక్షర రూపమిచ్చాడు అల్లు అర్జున్. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు బన్నీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ కుమార్ తో ఓ పాన్ వరల్డ్ సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ది గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ తరహాలో సూపర్ హీరో కాన్సెప్ట్ తో హాలీవుడ్ లెవల్లో ఈ సినిమా తెరకెక్కుతోంది. బాలీవుడ్ అందాల తార దీపికా పదుకొనె ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ సంస్థ దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.





## పరగడుపున మునగకాయ నీరు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు తెలిస్తే..

మునగకాయలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని తినడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు. మునగకాయలలో ప్రోటీన్, విటమిన్లు ఎ, సి, బి కాంప్లెక్స్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా మేలు చేస్తాయి. మునగకాయ నీరు మిమ్మల్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడటమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. మునగకాయ ఆకు అయినా, బెరడు అయినా, లేదా మునగకాయ కాయ అయినా, మునగకాయ అన్ని భాగాలు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. మునగకాయ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ రోజు, దాని అద్భుతమైన ఐదు ప్రయోజనాలను దానిని ఎలా తయారు చేయాలో ఇప్పుడు చూద్దాం..మునగ కాయ వాటర్ శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరానికి బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడే శక్తిని ఇస్తాయి. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల కాలానుగుణ వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు.

2. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది

మునగ కాయలు ఫైబర్, ఆయుర్వేద లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీని నీరు పేగు వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియ నిర్వహించబడుతుంది. కడుపు తేలికగా అనిపిస్తుంది.

3. బరువు తగ్గడంలో సహాయపడుతుంది

మునగ కాయ వాటర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అదనపు కొవ్వును తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల బరువు తగ్గడం వేగవంతం అవుతుంది.


4. మధుమేహాన్ని నియంత్రిస్తుంది

మునగ కాయ వాటర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని లక్షణాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. డయాబెటిస్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ దీనిని తాగడం డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

5. చర్మం, జుట్టుకు ప్రయోజనకరమైనది

మునగకాయ నీటిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెరిసే చర్మాన్ని, బలమైన జుట్టును ప్రోత్సహిస్తాయి. ఇది చర్మం నుండి విషాన్ని బయటకు పంపి జుట్టు మూలాలను పోషిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మీ జుట్టుకు మెరుపు వస్తుంది.

మునగకాయ నీటిని ఎలా తయారు చేయాలి? 3-4 తాజా మునగకాయలు, 2-3 గ్లాసుల నీటిని తీసుకోవాలి. ముందుగా మునగ కాయలను ముక్కలుగా కట్ చేసుకోవాలి. వాటిని నీటిలో వేసి 10-15 నిమిషాలు తక్కువ మంట మీద మరిగించాలి. నీటిని వడకట్టి తీసుకోవాలి. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో లేదా పగటిపూట కూడా తాగొచ్చు. ఈ మునగ కాయ వాటర్ అనేది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే సహజమైన, సరళమైన నివారణ. దీనిని తీసుకోవడం వల్ల అనారోగ్యాన్ని నివారించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రోత్సహిస్తుంది.



## దూరంగా ఉంటేనే మీ ఆరోగ్యానికి సేఫ్..!

బొప్పాయిలో బోలెడన్ని పోషకాలు నిండి ఉంటాయి. విటమన్ సి, ఎ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి కావాల్సిన ఇమ్యూనిటీ పెరగడంతోపాటు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. బొప్పాయి పండు తినటం వల్ల ఆరోగ్యం, అందం కూడా పెరుగుతుంది. కానీ, బొప్పాయి అందరూ తినవచ్చు అనుకుంటే మాత్రం పొరపాటే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు పొరపాటున కూడా ఈ పండు తినకూడదని చెబుతున్నారు. అలాంటి వారు బొప్పాయి తినటం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని కలుగుతుంది. ఎవరు బొప్పాయి తినకూడదో ఇక్కడ చూద్దాం బొప్పాయిలో ఫైబర్, విటమిన్ సి వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఈ పండు ఇప్పటికీ చాలా మందికి హానికరం. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ పోషకం కాల్షియంతో కలిస్తే సమస్యలు వస్తాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉన్నవారు ఈ పండు తినకూడదు.

అలాగే, రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకుంటున్నవారు పులియబెట్టిన బొప్పాయి తినటం వల్ల హానికరంగా మారుతుంది. గుండె జబ్బులతో బాధపడేవారు సాధారణంగా ఈ మందును తీసుకుంటారు. అలాంటి వారికి బొప్పాయి విషంగా మారే అవకాశం ఉంటుంది.శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు కూడా బొప్పాయికి దూరంగా ఉండాలి. ఈ పండులోని ఎంజైమ్ ఆస్తమా రోగులకు హానికరం. చాలా మంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు బొప్పాయి తినకూడదు అంటారు. ఎందుకంటే అది వారికి హాని కలిగిస్తుంది.

కొన్ని రకాల అలెర్జీల వంటి సమస్యను ఎదుర్కొంటున్న వారు కూడా బొప్పాయి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే దానిలోని పపైన్ కంటెంట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. మీ చర్మంపై దురద లేదా మంటను కలిగిస్తుంది.

## వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో రికార్డ్

మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత యువ ఓపెనర్ షఫాలీ వర్మ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 49 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసింది షఫాలీ. అయితే ఒకానొక దశలో జట్టులో స్థానం దక్కించుకోవడంపై సందేహాలు ఉన్నా, ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించింది. ఈ మెరుపు ప్రదర్శనతో షఫాలీ వర్మ ప్రపంచ కప్ ఫైనల్స్ చరిత్రలోనే (పురుషులు లేదా మహిళలు) హాఫ్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కురాలైన బ్యాట్స్‌మెన్‌గా ప్రపంచ రికార్డును సృష్టించింది. తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఈ యంగ్ ప్లేయర్, సెంచరీకి చేరువలో 87 పరుగుల వద్ద అవుట్ అయింది.

ప్రపంచ కప్ ఫైనల్‌లో షఫాలీ వర్మ ప్రదర్శన ఆమె తండ్రికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా, తన జట్టుకు గొప్ప ఊపునిచ్చింది. ప్రపంచ కప్ జట్టులో స్థానం దక్కించుకోలేకపోయిన షఫాలీకి, సెమీఫైనల్‌కు ముందు ప్రతికా రావల్ గాయపడడంతో జట్టులో అవకాశం లభించింది. సెమీఫైనల్‌లో కేవలం 10 పరుగులకే ఔటైన షఫాలీ, సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో అద్భుతంగా పుంజుకుంది. వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌లో ఆమె బ్యాటింగ్‌కు దిగి కేవలం 49 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేసింది.

ఈ హాఫ్ సెంచరీ షఫాలీకి వ్యక్తిగతంగా చాలా కీలకం. ఎందుకంటే, సుదీర్ఘ కాలంగా ఆమె వన్డే క్రికెట్‌లో మంచి ప్రదర్శన కోసం ఎదురు చూస్తోంది. షఫాలీ వన్డే క్రికెట్‌లో మూడు సంవత్సరాలకు పైగా (జూలై 2022 తర్వాత) హాఫ్ సెంచరీని నమోదు చేయలేకపోయింది. ఈ కాలంలో కేవలం ఒక్కసారి మాత్రమే 40 పరుగుల మార్కును దాటి, 49 పరుగుల వద్ద ఔటయింది. ఈ ఫైనల్ ఇన్నింగ్స్ ఆమె కెరీర్‌లో ఐదవ వన్డే హాఫ్ సెంచరీ. ఈ ప్రదర్శనతో ఆమె తన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పెంచుకుంది.




షఫాలీ వర్మ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ప్రపంచ కప్ ఫైనల్ చరిత్రలోనే (పురుషులు, మహిళలు ఇద్దరిలో) హాఫ్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కురాలైన బ్యాట్స్‌మెన్‌గా షఫాలీ వర్మ (21 సంవత్సరాల 278 రోజులు) ప్రపంచ రికార్డును సృష్టించింది. అంతేకాకుండా, వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో అర్ధ సెంచరీ చేసిన మూడో భారత ఓపెనర్గా కూడా ఆమె నిలిచింది. 2003 పురుషుల వరల్డ్ కప్ ఫైనల్‌లో వీరేంద్ర సెహ్వాగ్, 2017 మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌లో పూనమ్ రౌత్ ఈ ఘనత సాధించారు.

షఫాలీ సెంచరీకి చేరువలో ఔట్ అయినప్పటికీ, తన తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. 28వ ఓవర్లో అయాబొంగా ఖాకా బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడే ప్రయత్నంలో షఫాలీ 87 పరుగుల వద్ద అవుట్ అయింది. ఆమె 78 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టింది. సెమీఫైనల్‌లో తక్కువ పరుగులకే ఔటైన తర్వాత, ఫైనల్‌లో పెద్ద ఇన్నింగ్స్ ఆడతానని షఫాలీ తన తండ్రికి వాగ్దానం చేసింది. సెంచరీ మిస్సైనా, 87 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, తన మాటను నిలబెట్టుకుంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..